# పిట్టలదొర



# కాలనాధభట్ల వీరభద్రశాస్త్రి

తెలుగు నాట గ్రామీణ నిత్యజీవన సరళిలో జానపద సంస్కృతి అడుగడుగునా ద్యోతకమవుతూ ఉంటుంది. ఊయలపాటలు, అట్లతద్ది, గొబ్బెమ్మ కొలువులు, జాతర్లు, నాట్లు వేయడం, ఊడ్పులు, దంపుళ్ళు, ధనుర్మాసంలో సాతాను జియ్యరు మేలుకొలుపులు, బుడబుక్కలవాడు, జంగం దేవర, రోకటిపాటలు, కొమ్మదాసరి, పిట్టల దొర... ఇత్యాది జానపద కళల ప్రాచుర్యంలో గ్రామీణ నిర్మలత్వం, సచ్ఛీలత, అమాయకత ప్రస్ఫుటమవుతూఉంటాయి.

వీటిల్లో అమాయకం, మిడిమిడి జ్ఞానం, అతిశయోక్తి పదజాలం, వీటితో కూడిన సరస చతురసంభాషణ, హావభావాల మిశ్రమమే పిట్టలదొర వేషం. సత్యదూరమైనా, రసజ్ఞులను హాస్యపుజల్లులతో రంజిల్ల చేయడం, తద్వారా జీవనోపాధికి ఇంత భుక్తి సంపాదించుకోవడం ఈ పిట్టలదొర వేషంలోని అంతరార్థం. పూర్వ కాలపు రాజుల కొలువులలోని గూఢచారులు కొమ్మదాసరి, పిట్టల దొర వేషాలలో సంచరించి, సమాచారాలు తెలుసుకొనేవారట.

అదిగో పిట్టలదొర వస్తున్నాడు. మీరే గమనించండి... అతని సొరచ్ఛేద నిపుణత.

(పిట్టల దొర ప్రవేశిస్తాడు. కాకీ నిక్కరు, చొక్కా ఇన్‌షర్ట్ చేసి, ఒక బెల్ట్ పెట్టుకొని తలపై దొరటోపీ, కాళ్ళకి చెప్పులు, భుజం మీద తుపాకీ - ఇదీ వేషం)

ఓహోహో! అంతా ఇక్కడే ఉన్నారే! అమ్మగారు, అయ్యగారు, పెద్దమ్మగారు, పెద్దయ్యగారు, అక్కయ్యగారు, బావయ్యగారు, అన్నయ్యగారు, వదినమ్మగారు, తమ్ముళ్ళూ, చెల్లమ్మలు, చిన్నారి పాపలు!! మీ ఇల్లు చల్లగా కలకలలాడుతూ ఉండాల. దండాలయ్యా దండాలమ్మా!! అంతా క్షేమంగా ఉన్నారా? ఏవిధమైన ఇబ్బందులు లేకుండా హాయిగా ఉన్నారా?? నెలకు మూడు వానలు కురుస్తున్నాయా?? కురవకపోతే చెప్పండి మేఘమదనం చేయించి మీ ఒక్క పొలాల్లోనే వానపడేట్టు చేస్తాను. వానలు ఎక్కువగా ఉన్నాయా? ఆ రోజుల్లో వానలూ వరదలూ వస్తే కుర్రాళ్ళం వరసగా నిల్చొని వాన నీళ్ళు దోసిట్లో పట్టుకొని ఒకళ్ళచేతిలోంచి ఒకళ్ళం అందుకొంటూ సముద్రంలో పోసేవాళ్ళం. ఇంకా ఎక్కువ మిగిలిపోతే, చక్కగా కాగితం పడవలు చేసి వదిలేవాళ్ళం. ఓ సారి కాగితాలైపోతే, మా తాతగారి దస్కు పెట్టిలోంచి వెయ్యిన్నూట పదహారు రూపాయి నోట్లు తీసుకొని జంట పడవలు, గూడు పడవులు చేసేవాళ్ళం. మాకు నోట్లకి కరువేమిటి?? ఇంటినిండా నోట్లే! రాత్రి పూట మా తాతగారు మిషన్‌లో వేసి నూటపదహారు రూపాయల నోట్లు, అర్ధనూట పదహారు రూపాయలనోట్లు, వరహా నోట్లూ తయారుచేసేవారు. ఎవరికైనా బహుమతి ఇవ్వడానికి సులువుగా ఉంటుందని. అల్లాంటి నోట్లు అచ్చేసినందుకు మా తాతగార్ని ఘనంగా సత్కరించి, పూచలగదిలో ఫ్రీగా మకాం ఇచ్చేవారు. మాకు బోల్డన్ని భూములున్నాయి. మాగాణీ భూములు, ఏగాణీభూములు, మెట్టభూములు, పత్ర భూములు, రుద్రభూములు - అబ్బో కావలసినన్ని. పండిన పంట దాచుకోడానికి చోటుచాలక, చెట్టు తొర్రల్లోను, బావుల్లోను, చెరువుల్లోనూ దాచుకునేవాళ్ళం.

మాకు పన్ను బాధ అసలు లేనేలేదు. కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తాసీల్దార్లు, ఇన్‌స్పెక్టర్లు, మునసబు, కరణం, ఆఖరికి వెట్టి వీరయ్య కూడా మాఎరికలో వాళ్ళే. ఏమన్నా పనిబడితే

గవర్నరుకు ఫోనుకొట్టేవాళ్ళం. ఆయన వెట్టి వీరయ్యని పంపేవారు.


ఇక మా ఇల్లంతా బంగారమే. గోడలు, గుమ్మాలు, కిటికీలు, దర్వాజాలు, ఇటుకలు, పెంకులు, దుమ్ము ధూళి, మన్ను మసానం, బూజులు అంతా బంగారమే. మా అమ్మమ్మ నెత్తిమీద ఇత్తడి సిబ్బంత బంగారపు నాగరం ఉండేది. ఓ సారి గుమ్మడికాయంత బంగారం కుక్కముట్టుకొంటే, మా నాయనమ్మ పెంట కుప్ప మీద పడేసింది. ఇంతబంగారం ఇంట్లో ఉందని మా తాత ఇంటికి తాళం వేసి, పైన గడ్డివాము కప్పి దానిమీద పక్కేసుకొని చుట్ట కాల్చుకొంటూ పడుక్కొనేవాడు. ఓసారి చుట్ట జారిపడి, గడ్డి అంటుకొని, చుట్టతో బాటు మా తాత కూడా నుసైపోయాడు. అప్పటి నుంచీ బంగారం అంటే మా ఇంట్లో అందరకీ మా చెడ్డ వెగటు. ఆఫ్రికా, ఇండియా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్సు, ఇంగ్లాండు, అమెరికా, ఇరాక్, ఇరాన్ ఇవన్నీ మావే. కొలంబస్‌కి అమెరికా, చర్చిల్‌కి ఇంగ్లాండు, హిట్లరుకి జర్మనీ, ముస్సోలినీకి ఇటలీ, నెపోలియన్‌కి ఫ్రాన్స్ ఇల్లా ఎవరడిగితే వాళ్ళకి ఇచ్చేసి ఇల్లా వూళ్ళ మీద పడ్డాం. నేను మా చెడ్డ గొప్ప వేటగాణ్ణి. ఇదిగో ఈ తుపాకీ ఉంది చూసారా!! దీన్ని గురి చూసి పిట్టనుకొట్ట బోయా. కాస్తలో గురి తప్పి గుమ్మడికాయ ముచిక్కి తగిలి అదికాస్తా కిందపడి నాలుగు చెక్కలైంది. దాంట్లోంచి జలజలా నవరత్నాలు రాలాయి. నేలమీద పడ్డది తీసుకోవడం మా ఇంటా వంటా లేదు. వాటిని అల్లాగే వదిలేసా. ఈ తుపాకీ రాబర్ట్ క్లైవుదొరగారు ఉపయోగించి సురాజుద్దౌలాని కాల్చారు. ఆ తరువాత వారన్ హేస్టింగ్ దొర, డల్హౌసీ దొర, ఇర్విన్ దొర వాడారు. ఓసారి మౌంట్ బాటన్ దొరగారు మాఊరి అడవికి ఈ తుపాకీ పుచ్చుకుని వేటకి వచ్చి తుపాకీ లోపల పెట్టి మా తాతతో మాట్లా డుతూ ఉంటే, పులి చక్కా వచ్చింది. తుపాకీ తేవడానికి వీలు దొరకలేదు. అప్పుడు నేను ఓ కాగితం మీద మా దగ్గర తుపాకీ ఉంది జాగ్రత్త అని రాసి పులికి చూపించా. పులి హడ లిపోయి పారిపోయింది. దొర మెచ్చుకొని, ఈ తుపాకీ నాకు బహుమానం ఇచ్చేసారు. దీన్ని భుజం మీద పెట్టుకొని వెళ్తూంటే అడవి జంతు వులు ఒకటే పరుగు. గ్రామసింహాలు జైజై ధ్వా నాలు చేస్తూ నా వెంబడే తిరిగేవి.

నా అందం, నా ఠీవి చూసి నన్ను చేసుకో అంటే నన్ను చేసుకో అంటూ వాలు జడది, సిగ ముడిది, కంటె ముడిదీ, మెల్ల కన్నుది, దొర్ర ముక్కుది, చికిలి కళ్ళది, బోసి నోటిది, పిప్పి పళ్ళది, పేడి మూతిది, చేట చెవులిది... వాళ్ళేమిటి, వీళ్ళేమిటి అంతా నా వెంటబడ్డ వాళ్ళే. మా అమ్మమ్మ పెళ్ళి అవందే నేను చేసు కోనని తరిమేసా. నేను పుట్టి మా అమ్మమ్మ పెళ్ళి చేసాను. పెళ్ళంటే పెళ్ళా!! బ్రహ్మాండమైన పెళ్ళి, ఆకాశం అంతా పందిరే. భూమంతా అరుగే. దేశ దేశాల నుంచి ఆడ మగ మినహా మిగతా అందర్నీ పిలిచా. పిల్లా, మేకా, గొడ్డూ గోదాతో సహా అందరూ వచ్చారు. ఇళ్ళల్లో అయితే ఇరు

ఒక ప్రొఫెసర్ గారు యూనివర్సిటీకి వెళ్తూ తన రూమ్ తాళాలు మరిచిపోయి, వెంటనే తిరిగి వచ్చి ఇంటి తలుపు తట్టారు.

'ప్రొఫెసర్ గారు యూనివర్సిటీకి వెళ్లా రు...' తలుపు తెరవకుండానే సమాధానం చెప్పింది ఆయన భార్య.

'ఫైన్... నేను మళ్లీ వస్తానెండి...' అంటూ కారెక్కి వెళ్లిపోయారు ఆ ప్రొఫెసర్ గారు.




కని, బందిలిదొడ్లలోను, చెరువు గట్లమీద, ఊరికి ఉత్తరంగా రుద్రభూమి దిబ్బల మీదా విడిది ఇచ్చా. వచ్చిన వాళ్ళకి సలసలా ఆముదం కాచి మాడుమీద పోసి, వంటికి రాసి, గుంటూరు మిరపకాయపొడితో నలుగు పెట్టించి, దురుద గుండాకుతో వళ్ళంతా రుద్దించా. వచ్చిన అమ్మలక్కలందరకీ కదుళ్ళు కాల్చి కాటుక పెట్టి, చీపురు కట్టలతో తలలు దువ్వించా. నగలు పెట్టే ఎత్తుకుపోతారని, చీరలు పెట్టే చిరిగిపోతాయని, శాశ్వతంగా ఉంటాయని గరిట కాల్చి మెడనిండా కంటెలు, కట్లకాసుల పేర్లు, జిగినీ గొలుసులు, చంద్రహారాలు, చేతికి వంకీలు, మురుగులు, కాళ్ళకి కడియాలు వాతలు పెట్టించా. అంతా ఆనందంతో లబోదిబోమన్నారు. కిక్కురుమనని వాళ్ళని వెదురుబద్దలతో వీపు తాట వలిపించా. ఏడ్పు, పెడబొబ్బలతో ఊరంతా ఒకటే గోల. ఈ గోలలో బాజాభజంత్రీ లెందుకని ఆపేసా. వచ్చిన వాళ్లకి విందులేవిందులు. ఒకళ్ళా ఇద్దరా!! ఇంతమందికి వండాలంటే గుండిగలు చాలవని, ఏకంగా చెరువుకు ఎసరు పెట్టించి, అన్నమైతేనేమి సున్నమైతేనేమని, సున్నంబస్తాలు తెప్పించి ఎసట్లో పోయించా. నేలవేరు పచ్చడి, కసింత ఆకు కూర, చేదు దొండ వేపుడు, కుంకుడుకాయ పులుసు - కిరసనాయిలు తాళింపు - వచ్చిన వాళ్ళు విందు తిని, మర్యాదలు పొంది లేవలేక మమ్మల్ని వదిలిపోలేక ఊరికి ఉత్తరంగా శాశ్వతంగా ఉండిపోయారు.

ధర్మప్రభువులు, అన్నపూర్ణమ్మ తల్లులు! అయ్యగారి పాత జెర్కిన్, పీటరు ఇంగ్లండు షర్ట్ ఇప్పిస్తే తొడుక్కొంటా. అసలే చలికాలం. అమ్మగారి మింకుకోటు, ఉన్ని రగ్గు ఇప్పిస్తే కప్పుకొంటా... వస్తానమ్మా! వస్తానయ్యా! దండాలండీ... దండాలు.

(పిట్టల దొర వెళ్ళిపోయాడు. మీరు చూడాలనుకొంటే బహుశా ఏ పల్లెటూర్లోనైనా కనబడవచ్చు)